ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 13 ఆగస్టు 2025 పేజీలు : 10

విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



వార్త 3లో



## కేంద్ర జల వనరుల శాఖ మంత్రిని కలిసిన ఎం.పీ జీ.నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో , ఆగష్టు 12, (ప్రజా జ్యోతి )**

ఢిల్లీలో కేంద్ర జలవనరుల శా ఖా మంత్రి సి ఆర్ పాటిల్ ని సోమవారం ఆదిలాబాద్ పార్ల మెంట్ స భ్యులు గోడం నగేష్ మర్యాద పూర్వకంగా కలిశా రు.ఈ సందర్భంగా అదిలాబాద్ పార్లమెంట్ నియోజ కవర్గం పరి ధి నుండి ప్రతిపాదించిన 34 చె రువు లను పిఎంకెఎస్ వై పథ కంలో చేర్చి పరిపాలన అను మతులను త్వరగా ఇవ్వాలని విన్నవించారు. రాష్ట్రం నుండి రాగానే మంజూరు ఇస్తానని మంత్రి హామి ఇచ్చినట్లు ఎం పీ తెలిపారు.

# పోలాల పండుగను ఘనంగా జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలన



**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 12, (ప్రజా జ్యోతి)**

రైతులు ఆనందోత్సాహల మధ్య జరుపుకునే పోలాల పం డుగను ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఘనంగా జరుపుకోవా లని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు ని చ్చారు.ఆదిలాబాద్ జిల్లా తాంసి మం డలంలో ఈ నెల 23 న "పొలా ల పండుగ" సందర్భంగా ఏర్పా ట్లను జిల్లా కల ెక్టర్ రాజర్షి షా సంబధిత అధికారులు, గ్రామ స్తులతో కలసి మంగళవారం పరిశీలించారు.జిల్లా యంత్రాం గం టూరిజం శాఖ, డిఆర్డిఓ, డిపిఓ డిస్టిక్ అగ్రికల్చర్ ,...మిగతా 2లో



# ఆర్టీసీ ప్రత్యేక బాదుడు

మిగతా 2లో

ప్రజలకు తిరుగు ప్రయాణ తిప్పలు
పండుగ ముగిసినా ఆగని దోపిడీ
కానరాని పల్లె వెలుగు బస్సు లు
50శాతం వరకు ఆర్టీసీ చార్జీల పెంపు
ఆర్డినరీ బస్సులు లేక గంటల తరబడి ప్రయాణికుల నిరీక్షణ

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జన్నారం,ఆగస్టు12(ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యా ర్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహి ం చాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రోజున జన్నా రం మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, కవ్వాల్ లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను మండల తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి తో కలిసి సం దర్శించి తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం ,...మిగతా 2లో



## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాకారి

**కాసిపేట ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

కాసిపేట మండలంలోని లంబాడీతండా (ఎస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల లతో పాటు కాసిపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని మంచిర్యాల డీఈవో యాదయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . పాఠశాలల లోని రికార్డులను పరిశీలించారు.విద్యార్థుల కు అందించిన నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులపై హెచ్ఎం లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లంబాడీతండా(ఎస్) ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తక్కువ యూనిఫామ్స్ అందిన పాఠశాలలకు వెంటనే అందించాలని మండల విద్యాధికారి ముక్తవరం వెంకటేశ్వర స్వామిని యాదయ్య ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కస్తూర్బాలో సరుకులు నాణ్యతగా ఉండాలని, భోజనం రుచికరంగా అందించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.



# ఆర్టీసీ ప్రత్యేక బాదుడు

## ప్రజలకు తిరుగు ప్రయాణ తిప్పలు
## పండుగ ముగిసినా ఆగని దోపిడీ
## కానరాని పల్లె వెలుగు బస్సు లు
## 50శాతం వరకు ఆర్టీసీ చార్జీల పెంపు
## ఆర్డినరీ బస్సులు లేక గంటల తరబడి ప్రయాణికుల నిరీక్షణ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 12, (ప్రజా జ్యోతి)**

రాఖీ పండుగ పేరిట ప్రత్యేక సర్వీసుల పేరుతో ఆర్టీసీ ప్ర యాణికులను నిలువునా దోపి డీ చేసింది. పండుగ ముగిసినా తిరుగు ప్రయాణం లో కూడా ప్రత్యేక బస్సుల పేరిట టికెట్ ధరలు బారీగా పెంచి ఆర్డినరీ బస్సులకు స్పెషల్ బస్సుల బో ర్డులు తగిలించి ప్రయాణికుల నుంచి ముక్కు పిండి అదనపు చార్జీలను వసూలు చేస్తుంది. స్పెషల్ బస్సుల్లో మహిళల ఉ చిత ప్రయాణాన్ని అనుమతిం చకపోవడంతో మహిళలు డ బ్బులు చెల్లించి టికెట్ తీసుకొా ని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### 30నుంచి 40శాతం మేర అదనపు చార్జీలు

ఉచిత బస్సులను తగ్గించి స్పె షల్ బస్సుల పేరిట ప్రయాణి కుల నుంచి ఆర్టీసీ 30 నుంచి 40శాతం వరకు అదనపు చా ర్జీలను వసూలు చేస్తున్నారు. ఇదేఅదనుగా భావించిన ఆర్టీ సీ పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సు లను నడపకుండా 2 లేదా 3 గంటలకు ఒక్క బస్సును నడు పుతుండడంతో ప్రయాణికులు బస్టాండ్‌లో గంటల తరబడి ఎ దురు చూడాల్సిన పరిస్థితి నె లకొంది. చివరకు చేసేది ఏమీ లేక స్పెషల్ బస్సులో ప్రయా ణించి టికెట్ కొనుగోలు చేసి వె ళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

### ప్రయాణికుల గంటల తరబడి నిరీక్షణ



బస్టాండ్లలో బస్సులు లేక ప్ర యాణికుల గంటల తరబడి ని రీక్షించారు. మూడు రోజులు వ రుస సెలవులు రావడంతో రా ఖీ పండుగకు పెద్ద ఎత్తున మ హిళలు సొంత గ్రామాలకు వె ళ్లారు. తిరుగు ప్రయాణంలో సోమవారం గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రయాణికులు పెద్దఎత్తున బస్టాండ్‌లో టికెట్ కోసం కిలోమీటర్ల మేర లైన్‌లో బారులుదీరారు. ప్రయాణికుల తగిన విధంగా బస్సులు లేకపో వడంతో కొంత మంది ప్రయా ణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెల కొంది.

### ఆర్డీనరీ బస్‌లో ఎక్స్‌ప్రెస్ చార్జీలు

ఆర్టీసీ నిబంధనల ప్రకారం ఎక్స్‌ప్రెస్ బస్సులు ఎక్స్‌ప్రెస్ లాగా..ఆర్డీనరీ బస్సులు ఆర్డీ నరీ లాగా.. డీలక్స్ బస్సులు డీలక్స్‌లాగా నడవాలి. కానీ బస్సుల రూపురేఖలు మార్చి ఆర్టీసీ దోపిడీకి పాల్పడుతుం ది. ఎక్స్‌ప్రెస్‌లను సూపర్ లగ్జ రీలుగా, ఆర్డీనరీ బస్సులను స్పెషల్ బస్సులాగా చేసి ప్ర యాణికులను నిండా ముంచు తుంది.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

నాణ్యత, హాజరు పట్టికలు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మెనూ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శు ద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంట చేసేవారు శుభ్రత పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు వివరించి ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, బడి వయసు గల పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని తెలిపారు. జన్నారం ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రహారీగోడ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజా మనోహర్ రెడ్డి,డిప్యూటీ తహశీల్దార్ రామ్మోహన్,ఎంపీవో జలెందర్,ప్రిన్సిపాల్ శివరాం, గణేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పొలాల పండుగను ఘనంగా జరుపుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



డిస్టిక్ హార్టికల్చర్ శాఖల సమన్వ యంతో పనిచేసి విజయవం తం చేయాలని కలెక్టర్ అన్నా రు. స్టేట్ టీమ్ ఎన్ జి ఓ ఆద్య కళా అధ్యక్షులు జయదీర్ తి రుమలరావు ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆ యన పలు సలహాలు ఇచ్చా రు.పండుగకు సంబంధించి ఏర్పాట్లు చేసిన డేమో కార్యక్ర మాన్ని కలెక్టర్ ప్రొఫెసర్ తిరు మల రావు తో కలసి తిలకిం చారు. స్థానిక అధికారులు, గ్రామస్తులతో ఏర్పాట్ల ప్రగతి పై సమీక్షించారు. పండుగ సం దర్భంగా పర్యాటకులకు అం దించబోయే సాంస్కృతిక కార్య క్రమాలు, భద్రతా ఏర్పాట్లు, పా రిశుధ్య పరిస్థితులు మొదలైన అంశాల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ జిల్లాలో పొలాల పండుగ సంస్రృతి సంప్రదాయాలతో ఈ పండుగను ఘనంగా నిర్వ హించుకుంటారని, “పొలాల



పండుగ మన సంస్కృతిని, వ్య వసాయాన్నీ ప్రతిబింబించే ప్ర త్యేక కార్యక్రమం. ఈ వేడుక రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొం దేలా అన్ని ఏర్పాట్లూ సమర్ధ వంతంగా ఉండాలి” అని పేర్కొ న్నారు.పండుగ సందర్భంగా ప లు సాంస్కృతిక ప్రదర్శనలు, హస్తకళల ప్రదర్శనలు, తిను బండారాల స్టాళ్లు, జానపద నృత్యాలు ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు.ఇటీవలే మత్త డివాగులో పూడిక తీసిన తరు వాత నీరు పుష్కలంగా వస్తు న్నాయని, ఈ స్థలాన్ని పర్యాట క కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృ షి చేయాలని అన్నారు. ఈ కా ర్యక్రమంలో స్టేట్ టీమ్ ప్రొఫెస ర్ తిరుమల రావు, సంబధిత జిల్లా అధికారులు, టూరిజం అధికారి రవి, డి ఆర్ డిఓ ర వీందర్, డిపిఓ రమేష్, సిపిఓ ప్రత్యేక అధికారి , ఎంఆర్ ఓ లక్ష్మీ, ఎంపిడిఓ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## బీర్ నంది హైస్కూల్లో బాలశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్




**ఖానాపూర్ ఆగస్టు 12( ప్రజా జ్యోతి )**

విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే విద్యలో రాణిస్తారని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు మండలంలోని బీర్నంద్ గ్రామంలో గల హైస్కూల్లో మంగళవారం బాలశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు విద్యార్థుల భవిష్యత్తు కోసమే బాలశక్తి కార్యక్రమం చేపట్టిందని అన్నారు అనంతరం రంగపేట గ్రామంలో మంజూరు చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ ఫైజాన్ అహమద్తో కలిసి ప్రారంభించారు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధించబడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో డిఈఓ ఎం పరమేశ్వర్ ఆత్మ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ వైస్ చైర్మన్ మాజీద్ పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణరెడ్డి మండల ప్రత్యేక అధికారి జీవరత్నం తాసిల్దార్ సుజాత మండల విద్యాధికారి సంధ్యారాణి ఎంపీడీవో రమాకాంత్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజురసత్యం గ్రామ నాయకులు కటకం శ్రీనివాస్ రామచందర్ మని చరణ్ బలరాం కోవసుంగు తదితరులు పాల్గొన్నారు

## ఏడుగురు పేకట రాయుళ్ల అరెస్ట్

ఆదిలాబాద్ టౌన్, ఆగష్టు 12, (ప్రజా జ్యోతి) పక్కా సమాచారం తో సిసి ఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలోని పోలీసు బృందం పేకా ట స్థావరం పై దాడి చేసి ఏడు గురు పేకాట రాయుళ్లను అరె స్టు చేసినట్లు ఆదిలాబాద్ రూ రల్ ఎస్సై వి విష్ణువర్ధన్ తెలి పారు. వారి వద్ద నుంచి ఏడు మొబైల్ ఫోన్లు 8,610 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు స్వా ధీనం చేసుకొని ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు పేర్కొ న్నా రు.

## ఎన్ఎస్ఎస్ లో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలి




**బోథ్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం లో భాగంగా విద్యార్థుల ఎన్రోల్మెంట్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎన్ఎస్ఎస్ లో నమోదు అయినట్లు తెలిపారు. జాతీయ సేవ పథకం గురించి ప్రోగ్రాం అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక విద్యార్థి జాతీయ సేవా పథకంలో భాగమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి ముత్యం సతీష్ కార్తీక్ రాజేశ్వర్ ప్రసాద్ దత్తు సురేష్ పండరి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రపతి ఆహ్వానం అందుకు న్న తొడసం కైలాస్

## అవార్డు గ్రహీత కాత్లే మారుతి కి ఆదివాసి బిరుదుగోండి రాష్ట్ర కమిటీ ఆత్మీయ సన్మానం



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 12, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని రామ్ జి గోండు భవనంలో ఆదివాసి బిరుదు గోండి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యం లో విశిష్ట సన్మాన కార్యక్రమం జరిగింది. గోండి భాషలో మహా భారత్ గ్రంథాన్ని రచించి, ఏఐ ద్వారా అనేక పాటలు సృష్టిం చిన తొడసం కైలాస్, స్వాతం త్ర్య దినోత్సవం (ఆగస్టు 15) సందర్భంగా రాష్ట్రపతి విందు కు ఆహ్వానించబడిన సంద ర్భంగా రాష్ట్ర కమిటీ ఆత్మీయ సన్మానం చేసింది. ఈ సంద ర్భంగా ఆదివాసి బిరుదు తోటి జాతికి సంబంధించిన రాష్ట్ర స మస్యలను వివరిస్తూ, రాష్ట్రప తి కి వినతిపత్రాన్ని తొడసం కై లాస్ ద్వారా అందజేశారు. ఆ ర్చరీ (విలువిద్య)లో నైపుణ్యం కలిగి, అనేక మందికి శిక్షణ ని చ్చి, ఇటీవల పురస్కారం అం దుకున్న చించు ఘాట్ గ్రామా నికి చెందిన కాత్లే మారుతి ని కూడా రాష్ట్ర కమిటీ సన్మానిం చింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మర్సుకోలా తిరుప తి, ప్రధాన కార్యదర్శి తొడసం శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు పెం దూర్ ఆనంద్, ప్రధాన అతిథు లుగా హాజరయ్యారు. రాష్ట్రనా యకులు పెంద్రం రాజేష్,మర్సు కోల అశోక్, కాత్లే శ్రీధర్, కాత్లే పృథ్వి, సోయం లలిత, మర్సు కోలా సరస్వతి, కుడిమెత సు ధాకర్, మర్సుకోల గోపాల్, ల వన్, రాములు తదితరులు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా రా ష్ట్రపతి విందుకు వెళు _న్న సంద ర్భంగా ఆదివాసి అభివృద్ధి కో సం రాష్ట్రంలో నెలకొని ఉన్న స మస్యలు ప్రధానంగా అంతరిం చిపోతున్న తెగ, మౌలిక సదు పాయాలు విద్యా, ఉద్యోగం,రా జకీయ అవకాశాలు, అన్ని రం గాలలో తోటి బిరుదు గోండు జాతిని అభివృద్ధి పరచడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకో వాలని రాష్ట్రపతి కి కైలాస్ ద్వారా మెమోరాండం ఇవ్వ డానికి రాష్ట్ర కమిటీ తరపున అందజేశారు.

# ఆదివాసీ రైతులకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించటానికి కృషి

## టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 12, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా, సాత్నాల మండలం, జామ్నీ గ్రామానికి చెందిన గిరిజన రైతులకు గిరి వికాసం పథకం కింద ప్రభు త్వం బోరు బావులు ఏర్పాటు చేసింది. 28 మంది రైతులు 20 22లోనే కరెంట్ కనెక్షన్ల కోసం డిమాండ్ డ్రాఫ్టులు చెల్లించిన ప్పటికీ, ఇంతవరకు ఒక్కరికీ కూడా విద్యుత్ కనెక్షన్ ఇవ్వలే దు. ఈ సమస్యను బాధిత రై తులు టీపీసీసీ ఉపాధ్యక్షురా లు ఆత్రం సుగుణక్క దృష్టికి తీసుకువెళ్లారు. ఉట్నూర్ మం డల కేంద్రంలోని క్యాంపు కా ర్యాలయంలో బాధిత రైతులు మంగళవారం సుగుణక్క కు ప్ర త్యేకంగా కలిసి సమస్యను వి వరించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, రై తుల న్యాయమైన డిమాండ్ ను వెంటనే పరిష్కరించేందుకు డిప్యూటీ సీఎం,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే చర్యలు తీ సుకునేలా కృషి చేస్తానని హా మీ ఇచ్చారు. గత బారాస ప్ర భుత్వం నిర్లక్ష్యం కారణంగానే రైతులకు ఈ పరిస్థితి వచ్చింద ని, రైతుల హక్కుల కోసం కాం గ్రెస్ పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, ఈ సమస్య పరి ష్కారం కోసం కృషి చేస్తానన్నా రు.



# అంగవైకల్యులకు అండగా ప్రభుత్వం

## అలింకో కంపెనీ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉపకరణాల పంపిణీ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ రూరల్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి )**

ప్రభుత్వం అంగ వికలాంగులకు అండగా వారికి ఉపకరించే వివిధ రకాల సహాయక ఉపకారణాలను ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు అలిన్కో కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉపకార పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జిల్లా కోఆర్డినేటర్ సరిత సి డిపిఓ విజయలక్ష్మి ఎమ్మార్వో సుజాత ఎంఈఓ సంధ్యారాణి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఆసూరి రమాదేవి మండల ప్రత్యేక అధికారి జీవరత్నం మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఎంపీడీవోలు రమాకాంత్ సునీత ఎంపీ ఓ చిక్కియాల రత్నాకర్ రావు ప్రజలు లబ్ధిదారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో యోగ శిక్షణ



**బోథ్, ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షణ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా జపబడుతున్నవి. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా బోథ్ మండలం కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోనాల ఆయుష్ యోగా శిక్షకురాలు మునిగెల యోగిత విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాల పైన అవగాహన కల్పించడంతోపాటు విద్యార్థులచే యోగాసనాలు వేయించడం జరిగింది. యోగ చేయడం వల్ల మానసిక ఆరోగ్యమే కాకుండా శారీరకంగా కూడా ఆరోగ్యంగా ఉంటామని యోగా నిత్యజీవితంలో భాగం అవ్వాలని శారీరకంగా ఎన్నో రుగ్మతలను దూరం చేస్తుందని , మానసికంగా విద్యార్థులను దూరంగా చేసి పరీక్షల సమయంలో భయాన్ని పొగుడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ, ఉపాధ్యాయులు దత్తాద్రి,వ్యాయామ ఉపాధ్యాయురాలు శృతి ,తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

జైపూర్: ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థుల ఆరోగ్య కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు,జైపూర్ భీమారంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ విద్య ( ఎం డి, డి వి ఎల్, జి జి హెచ్, ప్రత్యేకంగా పాల్గొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యల పట్ల తగిన చికిత్స అందించారు. కార్యక్రమంలో తహసిల్దార్ వనజ రెడ్డి, డాక్టర్ జి. విద్య, డాక్టర్ ముస్తాఫా (ఎం ఓ జైపూర్), డాక్టర్ అశోక్ (ఎం ఓ), ప్రిన్సిపాల్ (ఎస్ ఓ) ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జర గకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పశువులపై ప్రత్యేక దృష్టి సా రించి, తగు ఏర్పాట్లు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 12, (ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలని ప్రతి ప్రభు త్వ సిబ్బంది 24 గంటల సర్వీ స్ నిర్వహించాలని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండా లని, పశువులకు ముందస్తు రక్షణ చర్యలు ఏర్పాటు చేసు కోవాలని తెలంగాణ రాష్ట్ర ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదే శించారు.రానున్న నాలుగు రో జులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురియనున్న సం దర్భంగా భారీ వర్షాల పరిస్థితి పై మంగళవారం ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , సంబధిత మంత్రు లు, ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఇందులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొ న్నారు.రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవా ల్సిన జాగ్రత్తల పై నిర్వహిం చి న వీడియో కాన్ఫరెన్స్ లో హా జరైన మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి రామకృ ష్ణారావు, డీజీపీ జితేందర్, ఉ న్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలి ముఖ్యమంత్రి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున జి ల్లా యంత్రాంగం అత్యంత అప్ర మత్తంగా ఉండాలని,సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అ త్యవసరమైతేనే తప్పా సెల వులు ఇవ్వాలని, 24%శ%7 సి బ్బంది అత్యవసర సేవలకు అందుబాటులో ఉండాలన్నా రు.మనుషులు, పశువులను కాపాడుకోవాలని, టాప్ నుండి బాటమ్ వరకు పోలీస్ సిబ్బం ది క్షేత్రస్థాయిలో అందుబాటు లో ఉండాలన్నారు. అత్యవ సరం అయితే హెలికాప్టర్ సే వ లను వినియోగించు కోవాలని

నిరంతర పర్యవేక్షణ జరగాల న్నారు.లోతట్టు ప్రాంతాల ప్ర జలను అప్రమత్తం చేసి ముం పు గ్రామాల ప్రజలను ముంద స్తుగాసురక్షిత ప్రాంతాలకు తర లించాలన్నారు.ఓవర్ ఫ్లో బ్రిడ్జీ ల పై ప్రత్యేక దృష్టి సారించాల ని, పోలీస్ సిబ్బందిని నియ మించాలని, భారికేడ్స్ ఏర్పా టు




చేయాలన్నారు.విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడి క క్కడ అప్రమత్తంగా ఉండి మొ బైల్ ట్రాన్స్ఫార్మర్ లు, జనరేట ర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నా రు. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని, అ త్యధిక వర్షాలు పడే ప్రాంతాల ను ముందుగానే గుర్తించి ప్రజ లను అప్రమత్తం చేయాలని, వర్షాలు, వరదల పరిస్థితిపై ఎ ప్పటికప్పుడు ఎఫ్ఎం రేడి యోలలో అలర్ట్ చేయాలని అన్నారు. క్లౌడ్ బరస్ట్ సమ యాల్లో పరిస్థితులను ఎదు ర్కొనేలా సన్నద్ధం కావాలని, పరిస్థితులనుబట్టి స్కూళ్లు, కా లేజీలకు సెలవులు ప్రకటించా లని,సాధ్యమైనంత వరకు రో డ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండే లా చూడాలని,రాబోయే 72 గంటలు అన్ని విభాగాల అధి కారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలని ఆన్నారు.అత్యవసర పరిస్థితు ల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ 18004251939 కు కాల్ చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలె క్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్ట ర్ సలోని, సబ్ కలెక్టర్ యువ రాజ్, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువకులకు ఎయిడ్స్ పై ప్ర త్యేక అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### ఇదిలాబాదులో యువజన ఉత్సవ ర్యాలీ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 12, (ప్రజా జ్యోతి)**

అంతర్జాతీయ యువజన ది నోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఇందిర ప్రియద ర్శిని మైదానంలో మంగళ వా రం కార్యక్రమాన్ని ఏర్పాటు చే శారు. యువతకు హెచ్ ఐ వి, ఎయిడ్స్ పట్ల సంపూర్ణ అవ గాహన కల్పించాలన్న లక్ష్యం తో అక్టోబర్ 31 వరకు వివిధ అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఇందులో భా గంగానే ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని కలెక్టర్ రాజర్షి షా ము ఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. అవగాహన కార్యక్రమా ల వివరాలను అడిగి తెలుసు కుని పోస్టర్లను ఆవిష్కరించా రు. ఈ మేరకు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి



సంక్రమించకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యల పట్ల విస్తృత అవగాహ న కల్పించనున్నట్లు తెలిపారు. మెడికల్ సిబ్బంది సైతం పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హాట్ స్పాట్స్ ఏరియాలపై ప్ర త్యేక దృష్టి సారించాలన్నారు. రానున్న మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురియ నున్న నేపథ్యంలో అత్యంత అ ప్రమత్తంగా ఉండాలని, లో లె వెల్ వంతెనల వద్ద నీటి ప్రవా హం ఉన్న సమయంలో అటు గా వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తు తం 0.3 శాతం ఎయిడ్స్ పాజి టివ్ కేసులు ఉన్నాయని, గ తంతో పోలిస్తే కేసుల సంఖ్య తగ్గిందన్నారు. .ఈ కార్యక్ర మంలో సంబధిత అధికారు లు, వైద్య సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

# గాయపడిన పంచాయతీ కార్యదర్శి కి అండగా నిలిచిన పే బ్యాక్ సొసైటీ

జైపూర్: ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)

రోడ్డు ప్రమాదంలో గాయపడిన పంచాయతీ కార్యదర్శి కి పే బ్యాక్ సొసైటీ అండగా నిలిచింది,జైపూర్ మండలం టేకుమట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణి ఇటీవల 25న రోడ్డు ప్రమాదంలో గాయపడి కదలలేని పరిస్థితి ఉండడంతో తోటి ఉద్యోగులు గమనించి తమ వంతు ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు,ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తోటి ఉద్యోగి ఆపదలో ఉందని తెలుసుకొని ఆర్థిక సహాయం అందించిన వారిని అభినందించారు.ఈ సందర్భంగా పే బ్యాక్ సొసైటీ, జిల్లా వ్యవస్థాపకులు దాసరి వెంకట రమణ, జాడి రామ్ కుమార్ మాట్లాడుతూ ఆపద సమయంలో శ్రావణి చికిత్స కోసం మద్దతుగా నిలిచిన జిల్లాలోని ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో మంది ఉద్యోగులు తమ దాతృత్వం చాటారని, వారి ఆర్థిక సహాయం వల్లనే శ్రావణి తగిన సమయంలో మంచి చికిత్స పొందగలిగారని వారి సహాయం మరువలేనిదని చెప్పారు.ఈ దాతృత్వ కార్యక్రమంలో జిల్లాలోని ఉద్యోగులు శాఖలకు అతీతంగా స్పందించారని, వేరే జిల్లాల్లో పని చేస్తున్న ఉద్యోగులు సైతం ముందుకు వచ్చారని హర్షం వ్యక్తం చేశారు.



# అధికారులు ప్రభుత్వ అభివృ ద్ధి సంక్షేమ పథకాల అమలు పై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 12, (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అ మలు చేస్తున్న అభివృద్ధి సంక్షే మ పథకాల అమలుపై అధికా రులు ప్రత్యేక దృష్టి సారించి పకడ్బందీగాఅమలుపరచాలని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు, వన మహో త్సవం, మహిళా స్వయం స హాయక సంఘాలకు చెల్లింపు లు, గృహ జ్యోతి %ు% మహాల క్ష్మి, భూ భారతి, ఇసుక, గ్రావె ల్ సమస్యలు, సౌర విద్యుత్ వ్యవస్థలు వంటి ముఖ్య అం శాలపై సమీక్ష జరిగింది. ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణానికి అవస రమైన ఇసుక, గ్రావెల్ సరఫరా లో ఎదురవుతున్న సమస్యల పై కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించా రు. సంబంధిత శాఖలైన జెడ్పీ సీఈవో,డిఆర్ డిఓ, మున్సిప ల్ కమిషనర్, విద్యుత్ శాఖ, గ్యాస్ ఏజెన్సీలు, ఆర్ డిఓ లు, తహసీల్దార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. వీరందరితో క లెక్టర్ సమస్యల పరిష్కార మా ర్గాలను చర్చించారు. సౌర వి ద్యుత్ %-% ప్రభుత్వ భవనాలపై ఏర్పాట్ల పై కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్ర భుత్వ భవనాలు, అలాగే ప్ర భుత్వ విభాగాలకు



చెందిన బ హిరంగ స్థలాలపై సౌర విద్యు త్ వ్యవస్థలు ఏర్పాటుచేయా లని ప్రభుత్వం నిర్ణయించింద ని, ఒక 1 కిలోవాట్ (కిలోవాల్ట్) సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు కు నియంత్రిత నీడ లేకుండా 100 చ.అ. పైకప్పు (రూఫ్ ఏరియా) అవసరం, ఇది సగ టున రోజుకు 4 యూనిట్లు వి ద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, ఒ క్క కెడబ్లు వ్యవస్థ ఏర్పాటుకు ఖర్చు సుమారు రూ.50,000 నుండి రూ.60,000 వరకు ఉం టుందని అన్నారు.ఈ విధంగా ఏర్పాటు చేస్తే విద్యుత్ ఆదా తో పాటు, పర్యావరణ పరిర క్షణకు తోడ్పడుతుందని ఆన్నా రు. భూభారతి రెవెన్యూ సద స్సులలో వచ్చిన దరఖాస్తుల పై అన్ని మండలాల వారీగా రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని వచ్చిన దరఖాస్తు లలో ఆయా మాడ్యుల్స్ లో ఎ న్ని అర్జీలు పరిష్కరించారు, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి ఆరా తీసి ఇందిరమ్మ కమిటి స భ్యులు, ఆయా శాఖల సిబ్బం ది అక్రమాలకు పాల్పడితే క్రిమి నల్ కేసులు కఠిన చర్యలు తీ సుకోవడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలా దే వి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్ డిఓ స్రవంతి, సంబధిత అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై వాహనాలు బాధ్యతగా నడపాలి.



### ... నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ....బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

**మందమర్రి ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

రోడ్డుపై వాహనాలను అడిగినప్పుడు బాధ్యతగా నడపాలని నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పేర్కొన్నారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా డి ఐ జి (ఐపీఎస్), మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ల ఆదేశాల మేరకు మంగళవారం మందమర్రి టోల్ ప్లాజా సమీపంలో జరిగిన డ్రైవర్ల అవగాహన సదస్సులో ఏసిపి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ స్పష్టం చేశారు. రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారానే ఇది సాధ్యమని ఆయన డ్రైవర్లకు సూచించారు మందమర్రి సర్కిల్ పరిధిలోని మందమర్రి, రామకృష్ణాపూర్, కాసిపేట, దేవాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పనిచేస్తున్న ఆటో, స్కూల్ బస్సు, ట్రాక్టర్, లారీ డ్రైవర్ల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా కొన్ని ముఖ్యమైన నిబంధనలను పాటించాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు వాహనం మంచి స్థితిలో ఉందో లేదో చూసుకోవాలి, అలాగే ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా బైక్ నడిపేవారు హెల్మెట్‌ను, కారు నడిపేవారు సీట్ బెల్ట్‌ను తప్పనిసరిగా ధరించాలి. మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు, అతివేగంగా వెళ్ళకూడదు, అలాగే డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడటం లేదా వాడటం మానుకోవాలని ఆయన గట్టిగా హెచ్చరించారు. పోలీస్ శాఖ రోడ్డు భద్రత కోసం తీసుకుంటున్న కఠిన చర్యలను ఏసీపీ వివరించారు. డ్రైవర్లు సహకరించినప్పుడే ప్రమాదాల సంఖ్యను పూర్తిగా తగ్గించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ కే. శశిధర్ రెడ్డి, సర్కిల్ ఎస్సైలు ,జాతీయ రహదారి అధికారులు, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

# పిట్టల వాడ లో ఘణంగా తీజ్ ఉత్సవాలు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 12, (ప్రజా జ్యోతి)**



లబాన (మధుర) సమాజ్ తీజ్ పండుగను మంగళ వారం మా వల మండలం పిట్టల వాడ లో సమాజ ఆడపడుచులు ఘనం గా నిర్వహించారు.అనంతరం భామన్ స్నేహ మాట్లాడుతూఈ పండుగను భారతదేశం లోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజ స్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మరియు బీహార్ వంటి అనేక రాష్ట్రాలలో మహిళలు ఎంతో భక్తితో, ఉత్సాహంతో జరుపు కుంటారు. ఇది వర్షాకాలం నెల ల్లో సావన్ లేదా భద్రపదలో వ స్తుంది. సోదరీమణులు కుటుం బం యొక్క ఆనందం, శాంతి మరియు రక్షణ కోసం తీజ్ మా తను ఎంతో భక్తితో ప్రార్థిస్తారు.తీజ్ అనేది మతపరమైన ఉప వాసం మాత్రమే కాదు, మహి ళలను ఒకచోట చేర్చి సాంప్ర దాయ సంస్కృతిని సజీవంగా ఉంచే పండుగ కూడా. ఈ రో జున, దేవత విగ్రహాలను మ ట్టితో తయారు చేస్తారు. తర తరాలుగా అనుసరిస్తున్న సం ప్రదాయాలను అనుసరిస్తారు. జానపద పాటలు, ఊయలలు సాంప్రదాయ, రుచికరమైన వం టకాలతో ఇళ్ళు, వీధులు నిం డిపోతాయి. ఈ పండుగ తర తరాలుగా కొనసాగుతున్న భ క్తి, త్యాగం ప్రేమకు ఇది ఒక అ ద్వితీయ ఉదాహరణ. ఈ కా ర్యక్రమంలో సబ్వే టీనా, పడవ ల మౌనిక, బార్ధవల్ సునీత, క సావత్ జై శ్రీ, మహిళలు తది తరులు పాల్గొన్నారు.

## భారీ వాహనాలు అనుమతించడంతో విజయోత్సవ ర్యాలీ



**జన్నారం,ఆగస్టు12(ప్రజాజ్యోతి)**

కవ్వాల్ టైగర్ జోన్ లోని జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలు అనుమతించడంతో సామాజిక కార్యకర్తలు శ్రీరాముల భూమాచారి, అజ్మీరా బద్రీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి రామాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నారం మండలం మీదుగా భారీ వాహనాలను అనుమతించాలని గత 28 రోజులుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేసిన రిలే నిరాహారదీక్ష కు ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు భారీ వాహనాలను అనుమతించడం సంతోషంగా ఉందని అన్నారు. బద్రీ నాయక్ లను అఖిలపక్ష నాయకులు మండల వాసులు ఘనంగా సన్మానించారు.

## జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో సింగరేణి డెస్క్ ను , కొత్త ఏసీ బ్లాకును ప్రారంభించిన సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్

### సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికులకు సత్వర వైద్య సేవల కోసం ఏర్పాటు

**మంచిర్యాల, 12, ఆగస్టు ( ప్రజా జ్యోతి):**

జూబ్లీహిల్స్ లో గల హైదరాబాద్ లోని అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆసుపత్రిలో సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక డెస్క్ ను సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, అపోలో ఆసుపత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అలాగే కొత్తగా నిర్మించిన ఏసీ ఆసుపత్రి విభాగాన్ని కూడా వారు ప్రారంభించారు.

సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఏదైనా అనారోగ్య సమస్యతో ఈ ఆసుపత్రిని సందర్శించినప్పుడు వెనువెంటనే పేరు నమోదు చేసుకొని సంబంధిత వైద్య నిపుణుల వద్దకు వైద్య సేవల కోసం పంపించడానికి, ఈ ప్రత్యేక డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనివల్ల ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా సత్వరమే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని ఆసుపత్రి యాజమాన్యం వారు వివరించారు. సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడంపై సంస్థ ఛైర్మన్ సంతోషం ప్రకటించారు. ఇక్కడికి రిఫర్ చేయబడిన ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్. మనోహర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ రెడ్డి, సింగరేణి డిప్యూటీ సీఎంఓ కె. బాలకోటయ్య, అపోలో ఆసుపత్రి అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ వేజ్ పాల్గొన్నారు.




# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యా బోధన అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు కొమరం భీమ్ జిల్లాలోని కెరమెరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు విద్య బోధన, ఆహారం నాణ్యత రిజిస్టర్లు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలతో కలిగిన మెనూ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తరగతి గదులలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్న పాఠ్యాంశాల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో నిర్మించుకోవాలని, పనులు త్వరగా ప్రారంభించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి పాఠశాలల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదలపై పలు సూచనలు చేశారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు . .

ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి. . .

తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య. . .



**తాండూర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (డిఐజి) ఐపిఎస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పర్యవేక్షణలో మంగళవారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలైన బ్లాక్ స్పాట్లను సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య తో పాటు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ లు కలిసి సందర్శించారు. అనంతరం జాతీయ రహదారిపై సిబ్బందితో కలిసి వాహన తనికి కార్యక్రమాన్ని చేపట్టి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలపై తమ సిబ్బంది ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అదేవిధంగా వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటును గురించి, ప్రమాదాల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను గురించి సంబంధిత అధికారులకు కూడా తెలియజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జాతీయ రహదారి దగ్గరలో గల గ్రామాల ప్రజలు రోడ్డును నిర్దేశిత ప్రదేశాలను మాత్రమే దాటాలని, రైతులు వారి యొక్క పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని ఈ సందర్భంగా సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలని ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో మోటార్ బైక్ పై ముగ్గురు వెళ్లారాధన్నారు. వాహనదారులు మద్యం సేవించి నడపరాదని ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఉల్లంఘించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చాలామంది ప్రయాణికులు రాంగ్ రూట్లో వచ్చి ప్రమాదాల బారిన పడుతున్నారని అలాంటి తప్పులు చేయకుండా నిబంధనలు పాటించాలన్నారు. అనంతరం నెంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలకు ,బ్లాక్ స్టిక్కర్, హెల్మెట్ ,రాంగ్ రూట్లో వస్తున్న వాహనాలకు జరిమానా విధించడం జరిగింది .ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ , ఏఎస్ఐ, కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సన్నీ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వదించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు . . .

**బెల్లంపల్లి ఆగస్టు 12 ప్రజా జ్యోతి**

బెల్లంపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సన్నీ బాబు మంగళవారం హైదరాబాద్లోని మంత్రి కార్యాలయంలో పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు ఇండస్ట్రీస్ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు న మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు,



# అక్రమ అరెస్టులు దురదృష్టకరం

రేవంత్ రెడ్డి పాలనలో

హిందువులకు స్వేచ్ఛ లేదు

అక్రమ అరెస్టులను ఖండించిన వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షులు ఏట మధుకర్

**మంచిర్యాల, 12, ఆగస్టు ( ప్రజా జ్యోతి ) :**

హైదరాబాదులోని పెద్దమ్మగుడి దగ్గర కుంకుమార్చనకు బయలుదేరుతున్నామనే సమాచారంతో బిజెపి నాయకులను మంగళవారం ముందస్తుగా అరెస్ట్లు చేసి నీల్వాయి పోలీస్ స్టేషన్ కు తరలించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలపెద్దమ్మగుడి దగ్గర కూల్చివేతలు చేపట్ట డాన్ని హిందూ సంఘాలు భారీ ఎత్తున వ్యతిరేకించడం జరిగింది , ఈ నేపథ్యంలో హిందూ సంఘాల పిలుపుమేరకు చేపట్టబోయే కుంకుమార్చన కార్యక్రమాన్ని అడ్డుకోవడం తెలంగాణ రాష్ట్రంలో దురదృష్టకరమని వేమనపల్లి బీజేపీ మండల అధ్యక్షులు ఏట మధుకర్ అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో హిందువులకు రేవంత్ రెడ్డి పాలనలో స్వేచ్ఛ లేదని బిజెపి నాయకులు ఆరోపించారు.. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బిజెపి నాయకులు బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఏట మధుకర్లి గారు, మండల బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులు కొప్పుల మధునయ్య , బీజేవైఎం వేమనపల్లి మండల అధ్యక్షులు కంపెల అజయ్ కుమార్ లను అరెస్ట్ చేయడం జరిగింది.




# చాలీచాలని యూరియా తో రైతులకు ఇబ్బందులు

యూరియా కోసం బారులు తీరిన తాండూర్ రైతులు.

**తాండూర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి). .**

తాండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద మంగళవారం రోజున రైతులకు యూరియా పంపిణీ చేశారు రైతులు గంటల కొద్ది ఎండలో నిలబడి చాలీచాలని యూరియాతో ఇబ్బందులు పడుతున్నారు,దేశానికి వెన్నముకైన అన్నదాతల పరిస్థితి దైన్యంగా మారుతుంది. నారు వేసిన నాటి నుంచి పంట ఇంటికొచ్చేంత వరకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రభుత్వాల వద్ద ముందుచూపు కొరవడడంతో రైతులకు తిప్పలు



తప్పడం లేదు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇంకా రైతుల వద్దకు ఎరువులు చేరడంలేదు. ప్రభుత్వం అరకొరగా పంపిస్తున్న యూరియా కోసం పంపిణీ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే రైతులు పడిగాపులు కాస్తున్నారు.

# చట్ట ప్రకారం గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

## ...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 12( ప్రజా జ్యోతి):**

గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో గిరిజనుల సమస్యలపై జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్, డి.సి.పి. ఎ.భాస్కర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం 2005 కంటే ముందు నుండి పోడు భూములు సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించి జీవనాధారం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కొంతమంది గిరిజనులు ప్రస్తుత కాలంలో అటవీ భూమిని ఆక్రమించి పోడు వ్యవసాయ సాగు చేస్తూ పట్టాలు అడగడం జరుగుతుందని, షెడ్యూల్డ్ తెగలకు కల్పించిన హక్కుల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ మానిటరింగ్ సిస్టం ద్వారా ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని, చేపట్టవలసిన చర్యలపై అటవీశాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తుందని తెలిపారు. అర్హులైన గిరిజనులకు అటవీ భూములలో వెదురు సాగు చేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, సాగుకు అవసరమైన మొక్కలు, కూలీల ఖర్చులు ప్రభుత్వం అందించి పంటను విక్రయించుకునేందుకు ఆయా సంస్థలతో ఒప్పందాలు చేయించి గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. పండ్ల మొక్కల పెంపకంపై రైతులకు మెలకువలు అందించి, కూలీల ఖర్చులు, మొక్కలు, సాగునీటిని అందించి పంట దిగుబడిని విక్రయించుకునేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 5 శాతం ఉద్యానవన పంటల సాగు జరుగుతుందని, జిల్లాలోని దేవునిపల్లి గ్రామంలో 150 హెక్టార్ల విస్తీర్ణంలో గిరిజనులతో మల్బరీ సాగు చేయించడం జరుగుతుందని తెలిపారు. మల్బరీ సాగు సంవత్సరం నుండి సంవత్సరన్నర కాలంలో దిగుబడి వస్తుందని, గిరిజనులు సమన్వయంతో ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని, పంట సాగులో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపామని అన్నారు. పంట ఉత్పత్తి విక్రయించుకునేందుకు గిరిజన కార్పొరేషన్ ద్వారా కనీస మద్దతు ధర నిర్ణయించడం జరుగుతుందని, గిరిజనుల కోసం గోదాం, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కోటపల్లి, వేమనపల్లిలలో మల్బరీ సాగులో ఉత్పత్తి తో పాటు దారం తయారు చేసేందుకు గిరిజన రైతులకు శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అక్కడ పో ఇక్కడ పో తిరిగొస్తే ఫైల్ వెతుకులాటా..ఎంతవెతికిన అంతే

## ఇష్టారాజ్యంగా..రేపు రా మాపు రా అంటూ కాలయాపన

**ఆసిఫాబాద్: ఆగస్టు 12 (ప్రజాజ్యోతి)**


01/08/2025, 13:51 about:blank

CDMA - Corrections in Birth Request Receipt

| | | | |
|---|---|---|---|
| Date of Payment: | 01/07/2025 | Payment Mode: | QR Code |
| Authorized Agent Name: | TS-RFKB006 | Transaction ID: | TTUBC022504296998 |
| Application No: | UBC022504296998 | Informant Name: | MOHARLE MARUTHI |
| Child Name: | JAISVI | District: | KUMURAM BHEEM (ASIFABAD) |
| Delivery Type: | Manual | Amount Paid ( Rs.): | 95 |
| Delivered in: | Within 7 working days from requested date . | No of copies: | 1 |

The Transaction Id should be kept for further correspondence.

Sd/-
Varshini Communicati

రాను రాను అధికారుల్లో జవాబు దారి తనం కరువైనపోతున్నట్లు తెలుస్తుంది. సామాన్య ప్రజల కానుంచి సమస్యలను ప్రభుత్వానికి తెలిపే పాత్రికేయులకు సైతం అధికారుల్లో కొరవడిన జవాబు దారితనం అని నిర్లక్ష్యం వైఖరి చెబుతోంది. నేటి రాజే రేపటి బానిసలు కావొచ్చు.. అలా సామాన్య బాధిత ప్రజలను కార్యాలయంలోకి వస్తే కనీసం కుర్చీలు వేయకుండా. వీళ్ళని ఎవరు లోపాలకు రాణించారు.అనేది కొందరు అధికారాల వ్యవహారం శైలీ అర్ధమవుతుంది. పలానా నేను అంటేనే వాల్యూ, కుర్చీలు ఇస్తారా..లేదంటే సామాన్య బాధిత ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చి సహకాలంలో పనులు చేసి ప్రభుత్వానికి మంచి పేరుని తీసుకుని రావాల్సిన అధికారులే ప్రభుత్వానికి చెడ్డపేరుని తెచ్చేలా.. కార్యాలయం ప్రజలది కాదని, వారిదే అన్న విదంగా మీడియా వరకు ఆరోపణలు రావడం గమనార్హం.. ఏ స్థాయి మనిషైనా..ఎంత పెద్ద బలుడైన అమ్మఒడి పసివాడే అని ఓ కవి రచయిత ఓ సినిమాలో పాట రూపంలో రాసాడు.. కనీసం బాధిత మహిళలకు సైతం ఒక ఐదు నిమిషాలు కుర్చీల్లో కుర్చోడానికి సౌకర్యాలు లేకపోవడం అత్యంత అవమానకర జవాబుదారీతనం కాదనడంలో సందేహం అక్కర్లేదని అనిపిస్తుంది. అలాంటిదే ఇది... కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. కార్యాలయంలో కొందరు అధికారులు వివిధ అవసరాల నిమిత్తం కార్యాలయానికి వచ్చే బాధిత ప్రజల పనులను కాలయాపన చేస్తున్నట్లు బాధిత ప్రజలు ఆరోపిస్తున్నారు. వాంకిడి మండలంలోని సరండి గ్రామానికి చెందిన బాధిత వ్యక్తి మారుతి పాప బర్త్ సర్టిఫికెట్ కోసమని మీసేవలో గత 01/07వ నెలలో అప్లై చేసుకుని తగిన ఆన్లైన్ పత్రాలను పురపాలక సంఘ






కార్యాలయంలో ఇవ్వాలని చెప్పగా ఇచ్చినట్లు బాధిత వ్యక్తి తెలిపారు. అప్పటినుంచి కార్యాలయంలో కావాల్సిన సర్టిఫికెట్ కోసమని వాంకిడి మండలం నుంచి తరచుగా ఇప్పటికి నాలుగు, ఐదు సార్లు పోయి అక్కడి అధికారుల వద్ద మొరపెట్టుకున్న ఫలితం లేదని ఆరోపించాడు. ఎప్పుడు వెళ్లిన కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు అధికారులు ఒకరి వద్దకు పోతే ఇంకొకరి వద్దకు పో,ఇంకొకరి వద్దకు పోతే,మరో వద్దకు పో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నట్లు బాధిత ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్కడి అధికారులను సామాన్య ప్రజలతో బాధితుల వైపుగా పోతే కొందరు సిబ్బంది అక్కడి అధికారి అయిన శీను వద్దకు పోతే ఆయన మరో అధికారి వద్దకు పొమ్మంటారు. ఆ అధికారి వద్దకు పోతే నా వద్ద ఏం లేదండి మేము ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా చూస్తున్నాము.మీరు మళ్ళీ ఆ అధికారి శీను వద్దకే పొమ్మంటారు. మళ్ళీ శీను వద్దకే వెళ్తే శీను అధికారి మల్లేష్ అనే సిబ్బందిని పిలిపించి వీళ్ళది బాధ ఏందో చూడండయ్య అంటే మల్లేష్ సిబ్బంది మిస్సింగ్ లో పడేసిన ఫైల్స్ ని వెతుకుతాడు. ఎంత వెతికిన మారుతి బాధిత ఫైల్ దొరకదు. ఇలా లెట్ అయ్యేసరికి శీను అధికారి కోపోకృతమై వీళ్లంతా ఎవరయ్యా నా వద్దకు ఎవరైనా మీరు సిబ్బందినే రావాలని. నా వద్ద ఆన్లైన్ కాలేదు ఆయన మారుతి ఫైల్ నా వద్దనా లేదు వీళ్ళని అంతా వెల్లగొట్టండి అంటారు. ఇంతటితో బాధిత ప్రజలు దిక్కుతోచని స్థితిలో అయోమయంలో పడిపోతారు. అస్సలు మీరు ఫైల్స్ ఒరిజినల్ ఇచ్చారా.. అంటే ఇన్వెట్ సెక్షన్ రిజిస్ట్రేషన్ బుక్ లో సెర్చ్ చేస్తే బుక్ లో మారుతి ఫైల్ ఇచ్చినట్లు అధికారులు నంబర్ తో సహా రాసుకున్నారు.రిజిస్ట్రేషన్ బుక్ ఫైల్ లో నంబర్ (3838) అక్కడ ఎంత వెతికిన లేదంటూ అక్కడి సిబ్బంది. రేపు రా అంటూ అనడంతో.. సామాన్య సిబ్బంది మల్లేష్ మానవత్వంతో బాధిత వ్యక్తికి బరోసాన్ని కల్పించి రేపు రా వెతికి పెడతా అంటూ పంపిస్తాడు. అయితే అధికారులు మాత్రం అస్సలు బాధిత ప్రజలకు ఎందుకు సహకాలంలో పనుకు పూర్తి చేయడంతో లేదో తెలియరాకుంది.అడిగితే పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తుంది. బాధిత మారుతి ఫైల్ దొరికేనా.. మారుతి, ఇతర బాధిత ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన అధికారులు చొరవ చూపేనా అనేది కార్యాలయం అధికారి వివరణలో తేలాల్సి ఉంది.కాగ కార్యాలయంలో బాధిత ప్రజలు నిత్యం కార్యాలయానికి వస్తే నిలబడి,నిలబడి అలసిపోయి బయటకు వస్తున్నట్లు తెలుస్తుంది. కార్యాలయంలో బాధిత ప్రజలకు కుర్చీలు సరిపడా ఉండవవి బాధిత ప్రజలు వాపోతున్నారు.అలాగే ఒక అధికారి వద్దకు పోతే ఆయన మరొక్క అధికారి వద్దకు పొమ్మంటారు. ఇలా పోయిన టైమ్ పోయిన అధికారి ఎటో మల్లీ బయటకు వెళ్తారు. మరొక్క అధికారి అంతలోనే అక్కడ కనిలించరు..వస్తారని సిబ్బంది చెబుతారు. అధికారి వద్దకు పోయిన బాధితుడికి మళ్ళీ పోయిన అధికారి వద్దకే మరో అధికారి చెప్పిన విదంగా పోతే ఆయన అక్కడ ఉండరు.ఇలా బాధిత సామాన్య జనాలు తిప్పలు ఎదుర్కొంటున్నట్లు బాధితుల్లో గుసగుసలు గుప్పుమంటున్నాయి.ఎవరైనా తెలిసిన వాళ్ళని పట్టుకుని పోయి ఇట్టే పనులు చేయించుకుంటారని,ఏమి తెలియని సామాన్య నిరుపేద ప్రజలు కార్యాలయం చుట్టుపక్కల, అధికారుల వద్ద తరచుగా మొరపెట్టుకంటే అవమానం అవహేళన తప్పితే నెలలుగా తీరని సమస్యలని బాధిత ప్రజల నుంచి ఆరోపణలు లేకపోలేదు.ఇకనైనా బాధిత ప్రజలకు సహకాలంలో అధికారులు పనులు చేసిపెట్టాలని బాధిత ప్రజలు కోరుతున్నారు.



# ఇది ఎక్కడో ఉన్న గల్లిరోడ్డు అనుకుంటే పప్పులో కాలువేసినట్లే సుమా జిల్లా కేంద్రంలోనే ఉన్న రోడ్డేనమ్మా

**ఆసిఫాబాద్, జనకపూర్ ప్రధాన రహదారి దినదినమును గండం**

**గండానికి గట్టే లేదా... ప్రయాణికులకు సరైన రహదారి రోడ్డు సౌకర్యామే.. లేదా**

**ప్రయాణికులకు తప్పని తిప్పలు పడలేని ఇక్కట్లు**

**ప్రజా ప్రతినిధులకు ప్రధాన రహదారిని చూడట్లేదా**

**జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు ఆసిఫాబాద్, జనకాపూర్ ప్రధాన రహదారి మరమ్మత్తులు చేయించాలి,**

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం డిమాండ్**

**ఆసిఫాబాద్: ఆగస్టు 12 (ప్రజాజ్యోతి)**

ఇది ఎక్కడో ఉన్న గల్లిరోడ్డు అనుకుంటే మీరు పప్పులో కాలు వేసినట్లు సుమా ఇది ఏకంగా జిల్లా కేంద్రంలోనే ఉన్న రోడ్డేనమ్మా అంటున్నారు. స్థానికులు.. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ మున్సిపల్ నందు ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధికారులు,వాహనాలు ఆసిఫాబాద్ నుంచి జనకాపూర్, ఇతర గ్రామాలకు నిత్యం ప్రధాన రహదారిపై ప్రయాణిస్తూ ఉంటారని రోడ్డు బాగు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ నాయకులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. ఆసిఫాబాద్ నుంచి జనకాపూర్ వరకు రోడ్డు దినదినమును గండంగా గుంతలుగా మారి ప్రమాదంలో ఉందని, వర్షపు నీరు, మురికి కాలువ నీరు చేరి పాకూరంతా.. రోడ్డుపై చేరుకొని గుంతలుగా మారిందన్నారు. ప్రయాణికులకు గుంత ఎక్కడ ఉందో అర్థం కాని పరిస్థితుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్న సందర్భాలు లేకపోలేదన్నారు. ఆసిఫాబాద్ మున్సిపల్ అధికారులు మరమ్మత్తులు చేయించడంలో,ఆర్ అండ్ బి అధికారులు రోడ్ల గుంతలు పూడ్చుడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని,దానికి తోడు జిల్లా కలెక్టర్ కూడా రోడ్ల పైన చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,



అంతేకాకుండా ఇక్కడున్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు ఈ రోడ్డుని బాగు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని,భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ ఆరోపించింది. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం కాంగ్రెస్ అధికార నాయకులు ప్రజాప్రతినిధులు స్పందించి ఆసిఫాబాద్,జనకాపూర్ ప్రధాన రహదారి మరమ్మత్తులు చేయించాలని, గుంతలు పూడ్చి.. ప్రయాణికులకు, ప్రయాణము సాఫీగా సాగించే విధంగా కృషి చేయాలని కోరుతు నిరసన వ్యక్తం చేశారు,కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్ , గెడం టీకానంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతతోనే భద్రత - ఏసీపీ రవికుమార్.





**మందమర్రి టౌన్, 12 ( ప్రజాజ్యోతి):**

మందమర్రి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టణ సీఐ శశిధర్ రెడ్డి అధ్వర్యంలో మంగళవారం డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన సదస్సులో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యత అని అన్నారు. గడిచిన ఏడాది కంటే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని, రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చుని బాధ్యతతోనే భద్రత అని అన్నారు. డ్రైవర్లు తమ వాహనాలను నడిపే ముందు వాహనం మంచి స్థితిలో ఉందో లేదో పరిశీలన చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ కే.శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్సై రాజశేఖర్, రామక్రిష్ణ పూర్ ఎస్సై రాజశేఖర్, కాసిపేట ఎస్సై ఆంజనేయులు. జాతీయ రహదారి అధికారులు, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి - సిఐ శశిధర్ రెడ్డి..

**మందమర్రి టౌన్, 12(ప్రజాజ్యోతి):**

మందమర్రి ఎన్.సి.ఎమ్.ఇ.సి అందించిన సమచారంతో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ శశిధర్ రెడ్డి మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. పిల్లల అశ్లీల వీడియోలను సామాజిక మాధ్యమాల్లో అప్ లోడ్ చేయడం ఇతరులకు షేర్ చేసిన ఘటనలో ఎన్.సి.ఎమ్.ఇ.సి సమచారంతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఫిర్యాదుతో పట్టణ ఎస్సై రాజశేఖర్ రెండు కేసులు నమోదు చేసి పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. పిల్లల భద్రత కోసం, తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, లైంగిక దోపిడీని అరికట్టేందుకు అంకితమైన వ్యవస్థలు శాఖలు నిరంతరం పనిచేస్తున్నాయి అని సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు. పిల్లలు మొబైల్ ఫోన్లు వాడుతున్నప్పుడు తల్లిదండ్రులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.



# అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావొద్దు: ఎస్పి

**సైబర్ నేరగాళ్ల చేతిలో చిక్కొద్దు, మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త**

**రాష్ట్రవ్యాప్తంగా రేపటినుండి భారీ వర్ష సూచనలు ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,జాగ్రత్తలు పాటించాలి: జిల్లా ఎస్పీ**

**జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు, ప్రాణహిత నది పరివాహక ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**లో లెవెల్ బ్రిడ్జిలను దాటే ప్రయత్నం చేయవద్దు, అత్యవసరమైతే డయల్ 100 కు లేదా నెంబర్ ని సంప్రదించండి**

**జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ఎస్పి వెల్లడి**

**ఆసిఫాబాద్: ఆగస్టు 12 (ప్రజాజ్యోతి)**

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున.. జిల్లాలో లోతట్టు ప్రాంతాలలో, ప్రాణహిత నది పరివాహక ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొమురంభీ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలియజేశారు.భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, జలాశయాలు,చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని అన్నారు.శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, గ్రామాలలో చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని, రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, నీరు నిల్వ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని, వాటర్ ఫాల్స్ లాంటి ప్రాంతాలను సందర్శించవద్దని తెలిపారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని, వరద ప్రవాహల వద్ద బందోబస్తు ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని సూచించారు.ఈ సందర్బంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు (డీడీఆర్ఎఫ్) బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా పాలన యంత్రం, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, రెస్క్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. విపత్కార పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, డయల్ 100 లేదా నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్పి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త
లోన్ ఆప్స్ ద్వారా అప్పు... మీ ప్రాణాలకు ముప్పు
సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేయండిఎన్సీఆర్పీ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు: జిల్లా ఎస్పీ

సైబర్ నేరాల పట్ల అవగాహన, అప్రమత్తతనే ఆయుధం గా వ్యవహరిస్తుందని, సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి: అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించండి. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు.లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. తెలియని వారికి ఓటీపీలు తెలుపవద్దు, తెలియని లింకులు అప్లికేషన్స్ మొబైల్ నందు వినియోగించవద్దు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. బెట్టింగ్ యాప్స్ తెలంగాణలో నిషేధం, వాటి జోలికి పోవద్దు. యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ ఇన్ఫ్లూయెన్సర్ల ప్రొఫైల్ ఫోటోతో ఎవరికైనా వాట్సాప్ మెసేజ్‌లు, కాల్స్ లేదా వీడియో కాల్స్ వస్తే, వాటిని పట్టించుకోకుండా జాగ్రత్తగా ఉండాలి.తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇంస్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండి, తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించండి అని ఎస్పీ పేర్కొన్నారు.

# బీసీల నాయకత్వంలో బహుజన రాజ్యాధికారం కోసం పోరాడుదాం



**మంచిర్యాల, 12, ఆగస్టు ( ప్రజా జ్యోతి ):**

మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 20 న బుధవారం లయన్స్ క్లబ్, 100 ఫీట్స్ రోడ్, మంచిర్యాల లో బీసీ రాజ్యాధికారం కోసం బీసీ, ఎస్సీ ఎస్టీలు లందరూ కలిసి కట్టుగా ముందుకు రావాలి అని " బీసీ రాజ్యాధికార సభ "" కు సంభందించిన పోస్టర్ ను లక్సటిపేట్ మండలం కుల సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు ఒడ్డేపల్లి మనోహర్, మహేష్ వర్మ మాట్లాడుతూ, ఈ రాష్ట్రము లో బీసీ ల రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. బీసీ ల నాయకత్వం లో ఎస్సీ ఎస్టీ, ముస్లిం మైనారిటీ లను కలుపుకొని బహుజన రాజ్యాధికారం సాధించుకోవడం కోసం అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలని, ఈ సమాజంలో 90 శాతం మనమే యున్నామని, మన ఓటు మనమే వేసుకోవాలన్నారు. మంచిర్యాల జిల్లాలో 20 వ తారీకు సభ కు ఎ మ్మెల్సీ తీన్మార మల్లన్న , బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుధాగాని హరిశంకర్ గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొంటా రన్నారు. కావున మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘం నాయకులు బీసీ ప్రజలు, మహిళలు విద్యార్థులు అధిక పాల్గొని ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో లక్షట్ పేట బీసీ సంఘం నాయకులు మాజీ జెడ్పీటీసీ ముఖ్య సత్తయ్య గారు, కళ్యాణం రవి, అంకతి గంగాధర్, చింతకింది సుధాకర్, బొప్పుస్వామి ముక్కెర చంద్రమౌళి, సిరిపురం రవి, రాందేని కోటేష్ బైరం చిన్నయ్య,భైరం చిన్నయ్య, నేరెళ్ల సత్తయ్య,సంఘ లచ్చన్న, గడ్డం సుధాకర్, తోట వెంకటేష్,మాలేం సుభాష్,అంకతి చిన్న తదితరులు పాల్గొన్నారు .

## నిందితుడికి 75 రోజుల జైలు శిక్ష

**కాసిపేట ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)**

మండలం లోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ లో 2021లో నమోదైన అతివేగం అజాగ్రత్తగా లారీ నడిపి గొర్రెల మంద పై ఎకించిగా 9 గొర్రెలు చనిపోగా 11 గొర్రెల కు కళ్ళు విరిగిన కేసులో నిందితుని కి బెల్లంపల్లి జి ఎఫ్ సీఎం మెజిస్ట్రేట్ జే. ముకేష్ సాక్షుల ను విచారించి నిందుతుడు అల్లం వెంకటేష్ 75 రోజుల సాధారణ జైలు శిక్ష విధించడం జరిగింది అని దేవాపూర్ ఎస్ ఐ ఎ. గంగారం తెలిపారు.

## చెరువులో మునిగి కవల సోదరుల మృతి

**కామారెడ్డి,**

స్నానం కోసం చెరువుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతైన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకొంది. ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తిమ్మకుపల్లికి చెందిన కవల సోదరులు రామ్, లక్ష్మణ్(13)లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి సమీపంలోని చెరువుకు స్నానానికి వెళ్లారు. చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక ఇద్దరూ మునిగిపోయి గల్లంతయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా గజ ఈతగాళ్ల సహాయంతో వెతికించడంతో మంగళవారం ఉదయం ఇద్దరు అన్నదమ్ముల మృతదేహాలు బయటపడ్డాయి. కవల సోదరుల మృతితో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకొన్నాయి.

# సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే జాగృతి- హెచ్ఎంఎస్‌ల కలయిక

### ఈ దఫా సింగరేణి కార్మికులకు లాభాల వాటా 35 శాతంను చెల్లించాలి

### సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ,హక్కుల కోసం సంయుక్త పోరాటం

### " కారుణ్యం నియామకాలు" పేరును " కరేప్షన్ నియామాకాలు" గా మార్చారు

### ' ప్రజా జ్యోతి " తో హెచ్ఎంఎస్ జెబిసిసిఐ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ మాటా మంతి

**మంచిర్యాల, 12, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

దాదాపు 120 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ లో రాజకీయ పరిస్థితులు లేదా పరిణామాలు ఈ మద్య కాలంలో ఊహించని విధంగా మారుతున్నాయి . సింగరేణి లో ఇటీవల కవిత నీత్రుత్వం లో కొనసాగుతున్న తెలంగాణా జాగృతి , సింగరేణిలో ఉన్న ప్రముఖ కార్మిక సంఘాల్లో ఒకటైన హెచ్ఎంఎస్ ల సంయుక్త కలయిక ఒక మార్పుగా, ఒక ప్రముఖ అంశంగామారి కోల్ బెల్ట్ లో చర్చకు దారి తీసింది . కవిత నివాసంలోని జాగ్రితి కార్యాలయంలో రెండు రోజుల క్రితం కల్వకుంట్ల కవిత తెలంగాణా జాగృతి లాగే జెబిసిసిఐ సభ్యులు, హెచ్ఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ల ఆధ్వర్యంలో కండువాలు కప్పుకొని రెండు కలసి సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం అంటూ కల్సి పోయారు.



సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ,హక్కుల కోసం సంయుక్త పోరాటం అంటూ తెలిపారు . ఈ నేపద్యంలో " ప్రజా జ్యోతి " తో హెచ్ఎంఎస్ జెబిసిసిఐ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ మాటా మంతిగా పలు విషయాలను పంచుకున్నారు. జాగృతి – హెచ్ఎంఎస్ లు కలసి సింగరేణి లో మీరు చేపట్టబోయే ప్రణాళిక ఏంటని అడుగగా , సింగరేణిలో హెచ్ఎంఎస్ ను గెలిపిస్తారని జాగృతి తమతో కలసి పోరాటాలలో పాల్గొంటారని , జాగృతి కి చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆరేస్ పార్టీ , అందబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్ ) లో ఉన్నారని కవిత ఆ సంఘానికి గౌరవ అధ్యక్షురాలు కాబట్టి అందులో ఉన్నవారు తమ హెచ్ఎంఎస్ వారు అందరు కల్సి పని చేసారని, ఉమ్మడిగా జాయింట్ కమిటీలను ఏర్పాటు చేసుకుని సింగరేణి లో పోరు బాటగా ముందుకు వెళతామని స్పష్టం చేశారు. హెచ్ఎంఎస్ లో కవితకు ఎలాంటి పదవి ఇస్తారని అడుగగా , హెచ్ఎంఎస్ లో పదవి అనేది తమ చేతుల్లో లేదని యూనియన్ మహా సభల్లో నిర్ణయమ జరుగుతిందని తెలిపారు. ప్రస్తుతం స్క్రీనింగ్ కమిటి ఏర్పాటు చేస్తామని అక్కడ టిబిజికేఎస్ లో ఉన్న వారు హెచ్ఎంఎస్ సభ్యత్వం తీసుకుంటారని, వారికి హెచ్ఎంఎస్ లో పదవులు ఇస్తామని ప్రస్తుతం హెచ్ఎంఎస్ లో ఉన్న నాకులకు పదవుల ను అడ్జెస్ట్ చేస్తామని తెలిపారు. సింగరేణి లో 11 డివిజన్ల లోవారు అయినా మేము అయిన ప్రస్తుటం సింగరేణి బలంగా లేమని ఇకనుంచి సంతలో, కార్మికుల్లో బలం పెంచుకోవ డానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తామన్నారు.జాగృతి ని కవిత రాజకీయ పార్టీగా మార్చడానికి ప్రయత్నాలు చేస్తు న్నట్లు తెలుస్తున్నది మరి హెచ్ఎంఎస్ కూడా అందులో భాగస్వామ్యం అవుతుం దా అని అడుగగా అలంటి దేమి లేదని జాగృతిని స్వచ్ఛంద సంస్థగా మాత్రమె చూస్తా మని అన్నారు .ఒక వేళ జాగృతిని స్వచ్ఛంద సంస్థ తప్పని పరిస్థితి రాజకీయ పార్టీగా మారితే లో తమను కూడా రాజకీయాల్లోకి చేరమని అడిగేతే అసలు ఆ ఆలోచన లేదని ,భవిస్యత్తు లో అప్పుడు ఆలోచిస్తామని అన్నారు . టిబిజికేఎస్ లో కవిత ఆ సంఘానికి గౌరవ అధ్యక్షురాలు కాబట్టి కెటిఆర్ ఆమెకు తెలియకుండా రాజకీయ నాయకుణ్ణి తీసువచ్చి టిబిజికేఎస్ ను ఆయనకు ఇవ్వడం ఎలా కరెక్ట్ అవుతుందని అన్నారు ఏ కారిక సంఘానికి అయిన సుప్రీం యూనియన్ జనరల్ బాడి మాత్రమె అని, జనరల్ బాడి ఆమోదం లేకుండా ఎలా మారుస్తారని అన్నారు . టిబిజికేఎస్ లో పాత ,కొత్త సీనియర్ నాయకుల మధ్య వార్ నడుస్తున్నదని అది వారి ఇష్టమని అన్నారు .చివరగా అయన సందేశం లాగా మాటాడుతూ,జాగృతి ఒక స్వచ్ఛంద సంస్థ , తమ హెచ్ఎంఎస్ యూనియన్ నాన్ పొలిటికల్ సంఘం కాబట్టి ఇద్దరం కలసి సింగరేణి సంస్థను ఆదుకోవాలి, కార్మికులను ఆదుకోవాలి , సింగరేణికి మునిగే ప్రమదం ఉన్నది దాన్ని అడ్డుకోవడానికి మేము కలవడం, సంయుక్యంగా కలసి పని చేస్తాము , కలసి పోరాటాలు చేస్తామని అన్నారు . సింగరేణి ప్రివేటి కరణ కు వ్యతిరేకంగా పోరాడుతాము. పాత పాట అనుకుంటారు కానీ మెజర్ గ సింగరేణి లో వారసత్వ ఉద్యోగాలు పోకుండా కాపాడాలి.వాస్తవంగా వారసత్వఉద్యోగాలకు విఆర్ఎస్ స్కీం గతం లో ఉండేదని ,కార్మికుడు ఒక దరఖాస్తు పెట్టుకుంటే పైసా కర్చు లేకుండా వారసులకు ఉద్యోగాలు వచ్చేవని బిఆరేస్ ప్రభుత్వం కెసిఆర్ వచ్చిన తర్వాత " కారుణ్యం నియామకాలు" అని పేరు పెట్టి " కరేప్షన్ నియామాకాలు" గా మార్చారని, కార్మికులు తమ వారసులకు ఉద్యోగాల కోసం 8 నుంచి 10 లక్షలు డొడ్డిన దారిన పెడితే కాని అన్ఫిట్ కావడం లేదని అన్నారు . తాజాగా ప్రస్తుతం కొనసాగుతున్న "కారుణ్య నియామకాలను" తొలగించే కుట్ర మొదలు అయిందని తెలిపారు.ఒక ముఖ్య ట్రేడ్ యూనియన్ గా ఉన్న హక్కును , ఇతర హక్కులను కాపాడుకునే బాద్య తమదని అన్నారు . సింగరేణి లో ప్రస్తుతం ఉన్న గుర్తింపు సంఘము , ప్రతి నిధ్య సంఘాలకు కార్మికుల సమస్యలను పరిష్కరించే బాద్య వారిదని , వినతి పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదని అన్నారు . సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ,హక్కుల కోసం సంయుక్త పోరాటం చేస్తామని ,సింగరేణిలో సోషల్ సెక్యూరిటీ ఉండాలని, కార్మికులకు లాభాల వాటా 35 శాతం త్వరగా ప్రకటించి చెల్లించాలని, ఇన్కమ్ టాక్స్ రద్దు చేసి, వర్క్ రియం బర్స్మెంట్ చెల్లించాలని , మారుపేర్ల సమస్య , స్వంత ఇంటి పథం తదితర అన్ని సమస్యలను పరిష్కరించాలని , వీటి పరిష్కారం కోసం తమ బాధ్యతగా సింగరేణి పరి రక్షణ ,సమస్యలపై తెలంగాణ జాగృతి – హెచ్ఎంఎస్ సంయుక్త పోరాటం చేస్తామని రియాజ్ అహ్మద్ ప్రకటిం.చారు.